## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నందికొట్కూరు, మార్చి 12, ప్రభాతవార్త:** 20 ఏళ్ళ అనంతరం తాము చదివిన పాఠశాలలో కలిసిన పూర్వపు విద్యార్థుల కలయిక (ఆత్మీయ సమ్మేళనం) కన్నుల విందుల సాగింది. ఆదివారం మండల పరిధిలోని వడ్డెమాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరం పదవ తరగతి పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఉన్నత చదువులు చదివి ఎక్కడో స్థిరపడిన వారు. వ్యాపార రంగంలో ఉన్నవారు అందరు ఒకే చోట కలుసుకొని ఒకరినోకరు యోగక్షేమాలు తెలుసుకుంటు అలింగనం చేసుకున్నారు. అనంతరం తమకు విద్యా బుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయురాలు ఫాతిమాభి, కొచ్చెరువు ప్రధానోపాధ్యాయులు మురళీధర్‌రెడ్డి, సరస్వతి, సంపూర్ణ, కృష్ణమూర్తి, పూర్వపు విద్యార్థులు నల్లమల స్వాములు, సగినేల నాగరాజు, జగన్, కిరణ్, మునిస్వామి, రఘురామయ్య, సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయునికి ఉత్తమ అవార్డు



**మంత్రాలయం, మార్చి 12, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలో సీనియర్ పాత్రికేయుడుగా కొనసాగుతున్న జయరాజుకు ఉత్తమ పాత్రికేయునిగా అవార్డు లభించింది. పాత్రికేయుడిగా వీరు చేస్తున్న సేవలను గుర్తించి శ్రీమఠం ఆదివారం ఉత్తమ అవార్డుతో సన్మానించింది. శ్రీమఠం పూర్వపు పీఠాధిపతి అయిన శ్రీ సుయతీంద్రతీర్థుల మధ్యారాధనలో భాగంగా ఈయనకు శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఉత్తమ అవార్డుతో పాటు శ్రీ రాఘవేంద్రస్వామిమొమెంటో, నగదు, పట్టుశాలువా, ప్రశంసాపత్రం ఫల, పుష్ప, మంత్రాక్షితలిచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, మేనేజర్లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**హొళగుంద, మార్చి 12, ప్రభాతవార్త :** నేడు జరిగే పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహశీల్దార్ హుసేన్‌సాబ్, ఎస్ఐ అబ్దుల్ జహీర్, ఆర్ఐ దినోజ్ రాజ్‌కుమారన్, ఎన్నికల అధికారి లక్ష్మినారాయణలు తెలిపారు. ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్, తాగునీరు, కుర్చీలు, టేబుళ్లు తదితర అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మండలంలో మొత్తం పట్టభద్రులు 521, ఉపాధ్యాయులు 6మంది ఉన్నారని తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చున్నారు.

## ఎన్నికలకు సంబంధించి అన్నిఏర్పాట్లు పూర్తిచేసాం



**పగిడ్యాల, మార్చి 12, ప్రభాతవార్త :** పగిడ్యాల జెడ్పీపాఠశాలలో ఎమ్మెల్సీ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంభంధించి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు గాను అన్ని ఏర్పాట్లు చేసినట్లు చేసినట్లు తహశీల్దార్ భారతి, ఎంపిడిఓ బివి.రమణ తెలిపారు. రెండు పోలింగ్ కేంద్రాలను ఆదివారం తహశీల్దార్ భారతి, ఎంపిడిఓ బివి.రమణ, నందికొట్కూరు రూరల్ సిఐ సుధాకరెడ్డి, ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున పరిశీలించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్లు వినియోగించుకునేందుకు 163 పోలింగ్‌కేంద్రాన్ని ఏర్పాటు చేయగా పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు గాను 306 పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఓటు హక్కువినియోగించుకునేందుకు గాను అన్ని ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ భారతి, ఎంపిడిఓ బివి రమణ తెలిపారు. పగిడ్యాల మండలంలో ఉపాధ్యాయులు 77మంది, పట్టభద్రులు 1262 మంది తమ ఓటుహక్కు కలిగిన వారు ఓటర్ల జాభితాలో ఉన్నారన్నారు. పోలింగ్ బాక్స్‌లు అర్‌టిసి బస్సుల్లో సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు రావడంతో రెవెన్యూసిబ్బంది వాటిని పోలింగ్ కేంద్రంలో భద్రపరచగావాటివెంట ఎన్నిక సిబ్బంది కేంద్రానికి చేరుకున్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తహశీల్దార్ భారతి, ఎంపిడిఓ బివి.రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పగిడ్యాల విఅర్ఓ నాగన్న, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, విఅర్ఏలు పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రాలను నందికొట్కూరు రూరల్ సిఐ అధ్వర్యంలో ముచ్చుమర్రి ఎస్ నాగార్జున పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తును ఏర్పాటు చేశారు.

## 20న ఛలో విజయవాడ జయప్రదం చేయండి

**నందికొట్కూరు, మార్చి 12, ప్రభాతవార్త:** అంగన్వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కారించాలని కోరుతు ఈ నెల 20న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు గౌరవ అధ్యక్షులు కె.బాస్కర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం సిఐటియు కార్యాలయంలో యూనియన్ అధ్యక్షురాలు మధార్‌భీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు అంగన్వాడీ సెంటర్ల నిర్వహణ కొరకు రకరకాల యాపులు డౌన్లోడ్ చేసుకోవాలని లబ్ధిదారులతో బయోమెట్రిక్ వేయించాలని లేక పోతే వేతనాలు కట్ చేస్తామని క్రింది స్థాయి అధికారుల ఒత్తిడి పెరిగి పోయిందన్నారు. అంగన్వాడీలకు 2017లో నాసిరకం సెలఫోన్లు ఇచ్చారని అవి దాదాపు 90శాతం చెడిపోయాయని దీంతో వారు అప్పులు చేసి సొంతంగా కొన్నారన్నారు. కనీస వేతనం 26 వేలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తదితర సమస్యల పరిష్కారం కోసం చేపట్టే ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్‌సాహెబ్, యూనియన్ నాయకురాళ్ళు కృషిధ్భి, బి.ప్రసన్న, వెంకటరమణమ్మ, సుబ్బమ్మ, నాగమద్దమ్మ, లక్ష్మికుమారి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగు కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు-సిఐ

**కోవెలకుంట్ల, మార్చి 12, ప్రభాతవార్త :** నేడు జరుగు నున్న ఎమ్మెల్సీ ఎని ్నకల కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాట్లు చేశామని సిఐ నారాయణరెడ్డి చెప్పారు. ఉపాద్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేడు ఉదయం 8గంటల నుండి సాయంత్రము 4గంటల వరకు జరుగుతున్న దృశ్య సంజామల కోవెలకుంట్ల , కొలిమిగుండ్ల, మంండలాల్లోని అన్ని పోలింగు కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్నాటు చేశామని చెప్పారు. ఈ సెక్షన్ ప్రకారము పోలింగు కేంద్రాలనికి కిలో మీటరు దూరము ఉండాలని చెప్పారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగిన చట్టపరమైన చర్చలు తీసుకుంటామని హెచ్చరి ంచారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం



**పత్తికొండ, మార్చి12, ప్రభాతవార్త:** పత్తికొండ నియోజకవర్గ పరిధిలో పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఎమ్మెల్సీ ఎని ్నలకు సంబంధించిన పోలింగ్ బూత్‌లను పత్తికొండ ఆర్‌డీవో మోహన్‌దాస్, పత్తికొండ తహసీల్దార్ విష్ణుప్రసాద్‌లు ఆదివారం పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు సర్వం సిద్ధం చేసినట్లు వారు తెలిపారు. గ్రాడ్యుయేట్ మరియు ఉపాధ్యాయులకు పోలింగ్ బూత్ ఆఫీసర్లకు అవగాహన కూడా నిర్వహించడం జరిగింది.

## ఎంఎల్‌సి ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



**పాములపాడు, మార్చి12, ప్రభాతవార్త :** పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి మండల కేంద్రమైన పాములపాడులోని ఏఎన్ఆర్ జిల్లాపరిషత్తు ఉన్నతపాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసిల్దార్ రత్నరాధిక తెలిపారు. తహసిల్దార్ మాట్లాడుతూ ఈనెల 13న సోమవారం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు. మండల పరిధిలో 951 మంది పట్టభద్రులు, 36 ఉపాధ్యాయులు ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటు వేయనున్నట్లు తెలిపారు. ఓటు హక్కును కలిగియున్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కోరారు.

## 'ఇంటింటికీ సంక్షమపథకాలు అందిస్తున్న సిఎం జగన్'



**కొలిమిగుండ్ల, మార్చి 12, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్ అన్నివర్గాలకు సమన్యాయం చేస్తూ, ఇంటింటికీ సంక్షమ పథకాలు అందిస్తూ, సుపరిపాలన సాగిస్తున్నారని ఉమ్మడి జిల్లా జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎర్రబోతుల కార్యాలయంలో మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, పలువురు వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ 12సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పార్టీ అవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను అవిష్కరించి, కేకును కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. 2024 వచ్చే ఎన్నికల్లో సైతం వైసీపీ పార్టీ అఖండ మెజార్టీతో గెలుస్తుందని నేతలు పెర్కొన్నారు. పార్టీకి కిందిస్థాయి కార్యకర్తలే కొండంత బలమని జడ్పీచైర్మేన్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, ఎంపిపి నాగవేణి, వైస్ ఎంపిపి క్రిష్ణారెడ్డి, జిల్లా పార్టీ ప్రచార కార్యదర్శి పేరం సత్యనారాయణరెడ్డి, సర్పంచులు మొలక రాజారెడ్డి, నందిపాడు గుర్విరెడ్డి, లాయర్ మహేశ్వరరెడ్డి, కోటపాడు ఈశ్వరరెడ్డి, ఓబులేసు, కామిని తిమ్మారెడ్డి, బీగాల వెంకటసుబ్బయ్య, బత్తుల మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేధోసంపత్తి హాక్కులపై వెబినార్



**నందికొట్కూరు, మార్చి 12, ప్రభాతవార్త:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందికొట్కూరు మరియు వాణిజ్య విభాగం మేధో సంపత్తి హాక్కులపై జాతీయ వెబినార్ నిర్వహించారు. దేశ వ్యాప్తంగా అధ్యాపకులు, విద్యార్థులు మరియు ఇతరులు 150 మంది సభ్యులు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.సునీత అధ్యక్షతన జరిగిన వెబినార్‌లో మేధో సంపత్తి హాక్కుల యొక్క ప్రాముఖ్యత మరియు ఆవశ్యకతను ఆమె వివరించారు. వెబినార్‌కు రిసోర్స్ పర్సన్‌లుగా శ్రీశైలం ప్రభుత్వ డిగ్రి కళాశాల, శ్రీశైలం ప్రాజెక్ట్ నుండి వాణిజ్య శాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎం.బుచ్చయ్య, విశాఖపట్నంలోని ఆదిత్య విద్యా సంస్థలో ప్రొఫెసర్ డా.రామక్రిష్ణ హాజరయ్యారు. భారతదేశంలోని మేధో సంపత్తి హాక్కులు మరియు స్టార్టప్‌ల రకాలు, కొత్తగా ప్రారంభించిన వ్యాపారం వారి కాపీ హాక్కులు, ట్రేడ్ మార్కులు గురించి డా.బుచ్చయ్య వివరించారు. మేధో సంపత్తి హాక్కులు మరియు ఉన్నత విద్య పాత్ర, కొత్త విద్యా విధానం- 2020 మరియు వివిధ పథకాలు మేధో సంపత్తి హాక్కులలో ఎలా ప్రచారం చేయాలి, ప్రభుత్వం తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి, వాటి పరిమితులు ఏమిటి అని డా.రామక్రిష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి సమన్వకర్త డా.ఎస్.దాజోద్దీన్, వెబినార్ కన్వీనర్ డా.ఎస్.మోహానమురళీ, కామర్స్ అధ్యాపకురాలు డా.అమరావతి, సిబ్బంది పాల్గొన్నారు.

## 18న పోలీసు స్టేషన్ ఆవరణంలో గుర్తు తెలిని వాహానాలు వేలం

**నందికొట్కూరు, మార్చి 12, ప్రభాతవార్త:** ఈ నెల 18న ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో నందికొట్కూరు అర్బన్ పోలీసు స్టేషన్ నందు 102 సిఆర్.పి.సి.కింద రిపోర్ట్ అయిన గుర్తు తెలియని వాహానాలను తహసిల్దార్ సమక్షంలో వేలం నిర్వహించడం జరుగుతుందని టౌన్ సి.ఐ.విజయబాస్కర్ తెలిపారు. 31 ద్విచక్రవాహానాలు, మూడు ఆటోలు, రెండు కార్లు, మొత్తం 36 వాహానాలు వేలం వేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు ప్రతి ఒక్కరు రూ.వెయ్యి డిపాజిట్ చేసి పేరు నమోదు చేసుకోవాలి, వేలం పాటకు వచ్చువారు ఆధార్ కార్డు జిరాక్స్‌తో రావాలని అలాగే వేలంలో వాహానాలను దక్కించుకున్న వారు వాటి డబ్బుతో పాటు 18శాతం జిఎస్టీ, 12 శాతం రోడ్ వోర్ట్ కూడ చెల్లించాల్సి ఉంటుందని సి.ఐ.తెలిపారు. పూర్తి వివరాలకు ఈ క్రింది ఫోన్ నెం.9160577529, 7396110327లకు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## కర్ణాటక భక్తులకు అల్పాహారం



**దేవనకొండ, మార్చి 12, ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రం నుండి శ్రీశైలంకు పాదయాత్రగా వెళ్లే భక్తులకు దేవనకొండకు చెందిన వలంకొండ వెంకటేష్, చిట్టెం నాగేష్‌కుమార్, వెంకటసాయి ట్రేడర్స్ వేణు, నయారా పెట్రోల్ బంక్ నిర్వాహకులు శ్రీరాములు, టీచర్ కృష్ణమూర్తిల ఆద్వర్యంలో పాదయాత్ర భక్తులకు తాగునీరు, బిస్కెట్లు, కూల్‌డ్రింక్స్ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం పాదయాత్ర వెళ్లే భక్తాదులకు సేవ చేయాలన్న దృక్పథంతో ఉగాది వరకు అల్పాహారం అందిస్తున్నట్లు తెలియజేశారు. కావున ప్రతిఒక్కరు కూడా సేవా దృక్పధాన్ని అలవరచుకోవాలని కోరారు.

## ప్రభుత్వ స్కూల్ స్వీపర్స్ సమస్యలపై జరిగే ధర్నాను జయప్రదం చేయండి



**పత్తికొండ, మార్చి 12, ప్రభాతవార్త :** ఈ నెల 17వ తేదీన ఏపి ప్రభుత్వ స్కూల్ స్వీపర్స్ సమస్యలపై విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్ కృష్ణయ్య, తాలుక అధ్యక్ష, కార్యదర్శులు జి నెట్టికంటయ్య, ఎం రంగన్నలు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని స్థానిక చదువుల రామయ్య భవన్ నందు ఏపి ప్రభుత్వ స్కూల్ స్వీపర్స్, ఆయాల తాలుక సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానుద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో స్కూల్, బాత్‌రూంలు శుభ్రంగా ఉంచి పిల్లలకి అంటువ్యాధులు వ్యాపించకుండ చేస్తున్నారన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుటకు స్కావెంజర్స్‌గా పలువురు గ్రామీణ మహిళలను ప్రభుత్వం నియమించిందని 2018నుండి ఇప్పటివరకు చాలామందికి వేతనం 2007 వందల మందికి బకాయి ఉందని స్కావెంజర్స్‌గా ఉన్నవారిని కార్మికులుగా గుర్తించాల్సి వస్తుందని వీరికి కార్మిక చట్టాలు వర్తిస్తాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వీరిని ఆయాలు అని పేర్లు మార్చిందన్నారు. పాఠశాలలో పారిశుద్ధ్య పనులు మలమూత్ర విసర్జన, రోడ్లు శుభ్రపరిచే కార్మికులను ఆయాలుగా కాకుండ స్కావెంజర్స్‌గా గుర్తించి కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. జీఓ 108ప్రకారం రూ.11500లు వేతనం ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. ఉద్యోగ భద్రత, గుర్తింపు కార్డులు తదితర డిమాండ్ల సాధనకై చలో విజయవాడ ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశం స్కావెంజర్స్ యూనియన్ నాయకురాలు సుంకమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో స్కావెంజర్స్ సభ్యులు లక్ష్మీదేవమ్మ, ఉమా, వరలక్ష్మి, అమరావతి, ప్రమీలమ్మ, లక్ష్మమ్మ, శారదమ్మ, అనిత, రామాంజనమ్మ తదితరులున్నారు.

## పాఠశాలకు ఫ్యాన్లు అందచేసిన ఎస్ఐ

**పాములపాడు, మార్చి12, ప్రభాతవార్త :** ఏఎన్ఆర్ జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాలలు పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కొరకు ఎస్ఐ అశోక్ 4ఫ్యాన్లను పాఠశాల ఉపాధ్యాయులకు అందచేశారు. ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ ఎండ తీవ్రత వల్ల విద్యార్థులు ఏకగ్రతను కోల్పోకుండా విద్యను అభ్యసించేందుకు పాఠశాలకు ఫ్యాన్లు అందచేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**బండిఆత్మకూరు, మార్చి 12, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ, పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తహశీల్దార్ ఉమారాణి, ఎస్ఐ బాబు తెలిపారు. మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లుచేసిన బూత్‌లను పరిశీలించారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మండలంలో గ్రాడ్యుయేట్ల ఓట్లు 1306, ఉపాధ్యాయ ఓట్లు 67 ఓట్లు ఉన్నాయని తెలిపారు. ఓటు వున్న ప్రతిఓటరు తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది కేంద్రాలకు చేరుకున్నారని తహశీల్దార్ తెలిపారు.

## ఘనంగా వైయస్‌ఆర్‌సీపీ 13వ అవిర్భావ దినోత్సవం



**కర్నూలు మున్సిపల్, మార్చి 12, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో విద్య వైద్య రంగాల్లో దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా సంస్కరణలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ పార్టీ కార్యాలయంలో వైసీపీ పార్టీ అవిర్భావ దినోత ్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో వైసీపీ బలపరిచిన అభ్యర్థిగా వెన్నపూస రవీంద్రారెడ్డికి తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కో-అప్సన్ మెంబర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతుల కార్యక్రమం



**నంద్యాల విద్య, మార్చి 12, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలో వెనకబడిన తరగతుల శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న బిసి వసతి గృహాల్లో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు ఆదివారం ప్రేరణ తరగతుల కార్యక్రమాన్ని జిల్లా వెనకబడిన సంక్షేమాధికారిని కె లక్ష్మీదేవమ ్మ ప్రారంభించారు. జిల్లాలోని వసతి గృహాల విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షల్లో నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని అందుకు ఒక ప్రణాళిక బద్దంగా చదువుకొని విజయం సాధించాలన్నారు. ప్రతిభా అకాడమికి చెందిన సబ్జెక్టు నిపుణులతో పదవ తరగతి విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రతి సబ్జెక్టు నందు ఉత్తీర్ణత ఎలా సాధించాలి, అందుకు ఉపయోగించే ప్రశ్నలకు జవాబులు ఎలా రాయాలి అన్న అంశాలను విద్యార్థులతో చర్చించారు. పదవతరగతి విద్యార్థులకు ఉత్తీర్ణత చెందితే వారి భవిష్యత్తు బాగుంటుందని ఈ పరీక్ష సమయంలో ప్రతిఒక్క విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి ఫలితాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్ళలో చదివే విద్యార్థులపై వారి తల్లిదండ్రులు ఎన్నో అశలు పెట్టుకుంటారని వారి ఆశలు వమ్ముచేయకుండా చదివి ఉత్తీర్ణత సాధించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో 400 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ స్పందన కార్యక్రమం తాత్కాలిక రద్దు

**నంద్యాల క్రైం, మార్చి 12, ప్రభాతవార్త:** నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలో జరగనున్న పోలీస్ స్పందన కార్యక్రమం తాత్కాలిక రద్దుచేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో జరగనున్న స్పందనను రద్దుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫిర్యాదుదారులు ఈవిషయాన్ని గమనించగలరు ఆయన విజ్ఞప్తి చేశారు. వచ్చే సోమవారం యధావిధిగా జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ స్పందన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ 13 వసంతాల్లోకి అడుగులు



**నంద్యాల క్రైం, మార్చి 12, ప్రభాతవార్త:** వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ 12 వసంతాలు పూర్తిచేసుకొని 13వ సంవత ్సరంలోకి అడుగులు వేసింది. ఆదివారం స్థానిక శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అదేశాల మేరకు మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసాతో కలిసి పార్టీ జెండాను అవిష్కరించారు. ఈసందర్భంగా పిపి నాగిరెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీని స్థాపించి అధికారంలోకి వచ్చిన పిమ్మట రాష్ట్రంలో అభివృద్ధి పథంలో పయనిస్తుందని తెలిపారు. నిరుద్యోగ సమస్యను పారద్రోలేందుకు ప్రతిష్టాత్మకంగా గ్రామ వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసి అందులో 1.30 లక్షలు ఉదో ్యగులను చేర్చడం జరిగిందన్నారు. విద్య, వైద్య ఆరోగ్యానికి పెద్ద పీట వేశారని తెలిపారు. రాష్ట్రం మరింత అభివృద్దిబాటలో నడిపించేందుకు వైజాగ్‌లో పెద్ద పెద్ద పరిశ్రమలకు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర దృశ్య కలల డైరెక్టరు సునీత అమృతరాజు, రాష్ట్ర ఏపీఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్‌లు విజయశేఖర్‌రెడ్డి, సిద్దం శివరాం, వైసీపీ లీగల్‌సెల్ న్యాయవాది ప్రభాకర్‌రెడ్డి, వైసీపీ మాజీ కౌన్సిలర్లు అమృత్‌రాజ్, మునయ్య, వార్డు ఇన్‌చార్జ్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఊదకడ్డిల వ్యాపారిపై ఇనుపరాడ్డుతో దాడి
## -ప్రభుత్వాసుపత్రిలో చికిత్స
## -దుకాణాన్ని ధ్వంసం చేసిన గ్యాంగ్



**నంద్యాల క్రైం, మార్చి 12, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం బాలాజీ కాంప్లెక్స్‌లోని ఊదికడ్డీల వ్యాపారి శ్రీధర్‌పై ఇనుపరాడ్డు, రాళ్ళతో దాడిచేశారు. దుకాణంలోకి చొచ్చుకొని రాడ్డురాళ్ళతో దాడిచేసి అద్దాలను పగలగొట్టి చిందరవందర చేశారు. వ్యాపారి శ్రీధర్‌పై రాడ్డుతో దాడిచేయడం తలకు, చేతులకు తీవ్ర గాయాలు అవడంతో కుటుంబ సభ్యులు నంద్యాల జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. బాధితుడు శ్రీదర్ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు స్టేట్‌బ్యాంకు కాలనీకి చెందిన తంబి చరణ్ అనే యువకుడితో పాటు మరికొందరు వచ్చి దాడిచేసినట్లు పేర్కొన్నారు. మూడు సంవత ్సరాల క్రితం ఇంటివద్ద ప్రహారిగోడ విషయంలో ఇద్దరి మధ్య మనస్పర్థలు ఉండేవన్నారు. మూడు సంవత ్సరాలు గడిచినా నాపై కోపంతో కొంతమందిని తీసకొని రాడ్డు, రాళ్ళతో దాడిచేసినట్లు తెలిపారు. బాలాజీ కాంప్లెక్స్‌లో చరణ్‌గ్యాంగ్ అరాచకాలు అధికమయ్యాయని ప్రతినెల దారిన పోయే వారితో గొడవలు పెట్టుకుంటారని కొందరు బాధితులు పేర్కొన్నారు. పోలీసులు చరణ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధ్యులు కోరారు.

## ఇద్దరిపై పిడియాక్టు నమోదు

**నంద్యాల, మార్చి 12, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలోని గడివేముల పాణ్యం మండలాలకు చెందిన ఇద్దరు వ్యక్తులపై పిడియాక్టు కింద కేసు నమోదుచేసినట్లు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. పాణ్యం గ్రామంలోని ఇందిరానగర్‌లో ఉన్న రాపూరి వేడుకొండలు అలియాస్ చెంచు ఏడుకొండలు, మహానంది గ్రామం ఈశ్వర్‌నగర్‌కుచెందిన రాపూరి ప్రసాద్‌లపై పిడియాక్టు కేసు నమోదుచేశారు. గత కొన్ని సంవత ్సరాల నుంచి నాటుసారా తయారుచేసి ప్రజలకు అమ్ముతు వారి ఆరోగ్యానికి విఘాతం కలిగిస్తు ప్రమాదకరమైన వ్యక్తులుగా మారారని వీరిపై పలుమార్లు కేసులు నమోదుచేసి రిమాండ్‌కుతరలించినా వీరి ప్రవర్తనలో మార్పురాలేదు. సదరు విషయంపై జిల్లా కలెక్టరుకు ప్రతిపాదనలు పంపగా వీరిపై పిడియాక్టు ఉత్తర్వులు జారీచేశారు. ఆదివారం గడివేముల ఎస్‌హెచ్‌ఓ బిటి వెంకటసుబ ్బయ్య ఇద్దరిని అదుపులోకి తీసుకొని కడప సెంట్రల్ జైలుకు తరలిచ్చినట్లు ఎస్పీ తెలిపారు.

## 'నేడు పోలింగ్‌కు సర్వం సిద్ధం ..'



**కొలిమిగుండ్ల, మార్చి 12, ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంభంధించి నేడు సోమవారం జరిగే పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఎంపిడిఓ సుబ్బరాజు, తహాశీల్దార్ ఆల్‌ఫ్రేడ్ పెర్కొన్నారు. ఈమేరకు ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని వారు పరిశీలించారు. పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు, తాగునీటి వసతి, ఇతర మౌలిక సదుపాయాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అర్ఐ రాముడు, వెంకటేశ్వరరెడ్డి, విఅర్ఓలు పాల్గొన్నారు.

# నేడే ఎమ్మెల్సీ పోలింగ్

**తరువాయి..** ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి, నగరపాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ తేజ, డిఆర్ఓ నాగేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని, సోమవారం ఉదయం 8 గంటల నుంచి 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.. తాము వేసిన ఓటు చెల్లుబాటు అయ్యేలా ఓటర్లు ఓటు వేయాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ విధానంలో ఎన్నిక జరగనున్నదని కలెక్టర్ తెలిపారు. ఓటింగ్ విధానం సార్వత్రిక ఎన్నికలకు భిన్నంగా ఉంటుందని, బ్యాలెట్ పేపర్లో అభ్యర్థుల పేరుకు ఎదురుగా ఉన్న బాక్సులో, ప్రాధాన్యత నంబర్లను వేయాల్సి ఉంటుందని చెప్పారు. బ్యాలట్ పేపర్ పై ఎటువంటి గుర్తులూ ఉండవని, అభ్యర్థుల పేర్లు మాత్రమే ఉంటాయని తెలిపారు. అభ్యర్థుల పేరుకు ఎదురుగా అంకెల తోనే ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. ప్రాధాన్యతా క్రమంలో అభ్యర్థులందరికీ ఓటు వేయవచ్చునని సూచించారు.ఎన్నికల సిబ్బంది పోలింగ్ ప్రక్రియ లో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు... ఎన్నికల విధులకు సిబ్బంది గైర్హాజర్ అయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బ్యాలెట్ పేపర్ మడత వేయడం, బ్యాలెట్ బాక్సులు సీలింగ్ తదితర అంశాల్లో ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ హరి ప్రసాద్, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, సిపిఓ అప్పలకొండ తదితర జిల్లా అధికారులు, కర్నూలు డివిజన్ జోనల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, పిఓలు, ఏపీవోలు, ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్ లు పాల్గొన్నారు. పోలింగ్ ప్రక్రియ కు సంబంధించిన ఏర్పాట్లపై నోడల్ అధికారులు, సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్ లు, తహసీల్దార్లు, ఎంపీడివో లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ పార్టీలు అన్నీ పోలింగ్ కేంద్రాలకు చేరాయా, పోలింగ్ కేంద్రాల వద్ద బ్యారికేడింగ్, షామియానా, తాగు నీరు, పోలింగ్ సిబ్బందికి అల్పాహారం, భోజన వసతి, క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ తదితర అంశాల గురించి సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్ లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు..కచ్చితంగా ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ ను ప్రారంభించాలన్నారు.తక్కువ ఓట్లు ఉన్నాయని, అందరూ ఓటు వేసేశారని, సిబ్బంది వెళ్లకూడదని కలెక్టర్ ఆదేశించారు. కచ్చితంగా సాయంత్రం 4 గంటల వరకు ఉండి తీరాలని సూచించారు.


జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు వెబ్ కాస్ట్ కెమెరాల ట్రైల్ రన్ ను కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుండి జిల్లా కలెక్టర్ పి. కోటేశ్వరరావు పరిశీలించారు.ఆదివారం సాయంకాలం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లోని వెబ్ కాస్ట్ కెమెరాల పనితీరును జిల్లా కలెక్టర్ పి. కోటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి 107 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కి సంబంధించి ఎర్పాటు చేసిన కెమెరాల పనితీరును కంట్రోల్ రూమ్ నుండి పరిశీలించడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కెమెరాలు బాగా పనిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. బ్యాలెట్ బాక్సులు కనపడకుండా మిగతా పరిసర ప్రాంతాలు కెమెరా లో కనపడే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని వాటి యొక్క పని తీరు కి సంబంధించి ఈరోజు ట్రైల్ రన్ నిర్వహించామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెబ్ కాస్ట్ కెమెరాలకు మరియు వీడియో గ్రాఫిక్ సంబంధించిన నోడల్ అధికారి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులారా రూ.1.46పైసలకే మీ బ్రతుకులు మారతాయా..

**పత్తికొండ,మార్చి 12,ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎలక్షన్లలో పోటీ చేస్తున్నటువంటి అభ్యర్థుల దగ్గర నుండి రూ.5వేలు చొప్పున మరియు రూ.1000లు చొప్పున తీసుకుని ఓటు వేసిన ప్రతిఒక్క పట్టభద్రుడు మీ బ్రతుకులను మార్కెట్లో అమ్మబోతున్నారు,మీ విలువ రూ.1.46పైసలకే 6సం॥లకు గాను రోజుకు ఇంత పడుతుందని,మీకు చదువులు చదివినా ప్రయోజనం లేదని మీకంటే పశువులు మేలని స్థానిక పట్టభద్రుడు రాముడు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పట్టభద్రుడు రాముడు మాట్లాడుతూ చదువుకుని విద్యావంతులైన మేధావుల నుండి మేధావుల సభకు ఓట్లు వేయాల్సినటువంటి మేధావులు ఇలా అమ్ముడుపోవడం వల్ల మేధావుల సభ కూడా అమ్ముడు పోయినట్లేనని అన్నారు. అలాగే నిరుద్యోగులకు నోటిఫికేషన్లు డిఎస్సి లాంటివి ప్రయోజనం ఎందుకని ఇలాంటి సభలో ఎదుర్కొంటేనే జరుగుతాయన్నారు. నిరుద్యోగులకు నోటిఫికేషన్ అవసరం లేదంటే మీ విలువైన ఓటును అమ్ముకోవడం వల్ల మీ విలువను ఎంత దిగజార్చుకుంటున్నారో అర్థం చేసు కోవాలన్నారు. కొంతమంది ప్రజల తీర్పు మేధావుల సభ వలనే జరుగుతుందని సామాన్య ప్రజలు ఈ మేధావులను నమ్మే పరిస్థితి లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మీ ఆలోచన విధానం మార్చుకుని ఉన్నతమైన వ్యక్తులకే ఓటు వేసి గెలిపించుకోవాలలి ్సన భాద్యత ప్రతిఒక్క పట్టభద్రుడిపై ఉందని ఆయన హితవు పలికారు.

## శ్రీశైలంలో మాస్టర్‌ప్లాన్‌క్కు సన్నద్దం: ఉపముఖ్యమంత్రి కొట్టు

**తరువాయి..** పెరుగుతున్న నేపథ్యాంలో వసతి సముదాయంను పెంచే యేచన చేయడం జరుగుతుందని అన్నారు.ఇప్పటికే నిర్మించిన గణేష్ వసతి సముదాయంను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంబించేందుకు ఏరా ్పట్లు చేయడం జరుగుతుందని చెప్పారు.దేవస్థానంకు సంబందించి ఆలయప్రాంగణలోని అసు ్తలను ట్రాన్స్‌ఫరెంటుగా ఉన్నాయని తెలిపారు.రాష్ట్రంలో ఉన్నా అన్ని ఆలయాలకు సంబందించిన వివారాలను అన్‌లైన్ వ్యవస్థను తీసుకురావడం జరుగుతుందని అన్నారు.కే ంద్రప్రభుత్వం ఇప్పటికే ప్రసాదం స్కిం ద్వారా అబివృద్ధి పనుకు నిధులను కేటాయించడం జరిగిందని చెప్పారు.ఇంకా ప్రసాదం స్కిం ద్వారా నిధులను కేటాయించేందుకు అవకాశం కల్పించమని అడగడం జరుగుతుందని వ్యాక్యనించారు.శ్రీశైలక్షేత్రం అబివృద్దిలో బాగంగా పర్యావరణ పరిస్థితిని కూడా దృష్టిలో ఉంచుకోని ముందుకుపోవడం జరుగుతుందని అన్నారు.ఉగాది పర్వదినం సందర్బంగా అన్ని ఏర్పాట్లును చేసేందుకు అదికారులు సన్నదం అవుతుడడం జరుగుతుందని చెప్పారు.భక్తులకు మంచి సౌకర్యాలను ఏర్పాటు చేసి ఎటువంటి లోటుపాట్లు లేకుండా చేయడం జరుగుతుందని తెలిపారు.




## కర్ణాటక భక్తులకు అల్పాహారం



**దేవనకొండ,మార్చి 12,ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రం నుండి శ్రీశైలంకు పాదయాత్రగా వెళ్లే భక్తులకు దేవనకొండకు చెందిన వలంకొండ వెంకటేష్,చిట్టెం నాగేష్‌కుమార్,వెంకటసాయి ట్రేడర్స్ వేణు,నయారా పెట్రోల్ బంక్ నిర్వాహకులు శ్రీరాములు,టీచర్ కృష్ణమూర్తిల ఆద్వర్యంలో పాదయాత్ర భక్తులకు తాగునీరు,బిస్కెట్లు,కూల్‌డ్రింక్స్ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం పాదయాత్ర వెళ్లే భక్తాదులకు సేవ చేయాలన్న దృక్పథంతో ఉగాది వరకు అల్పాహారం అందిస్తున్నట్లు తెలియజేశారు. కావున ప్రతిఒక్కరు కూడా సేవా దృక్పధాన్ని అలవరచుకోవాలని కోరారు.

## స్థానిక సంస్థల అభ్యర్థులకు ఓట్లకు డబ్బుల ప్రవాహం

**– జిల్లాలో 578 మంది ప్రతినిధులకు కోట్లలో నిధులు పంపిణీ**

**నంద్యాల, మార్చి 12, ప్రభాతవార్త:** జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికకు ఆధోనికి చెందిన మధుసూధన్‌ను వైసీపీ పార్టీ తరుపున అదిష్టానం ఎంపికచేసింది. దీనికి ఏకగ్రీవం అవుతుందన్న అలోచనతో అందరు అనుకున్నారు. చివరి నిమిషంలో ఇద్దరు సర్పంచులు నామినేషన్ వేశారు. విత్‌డ్రా సమయం వరకు వారు అండర్ గ్రౌండ్‌కు వెళ్లిపోయారు. నంద్యాల జిల్లాలో 578 మంది ఎంపీటిసిలు, సర ్పంచులు, జడ్పీటిసిలు, మున్సి పల్ వార్డుమెంబర్లు, ఎమ్మెల్యే ఎక్స్‌అఫిషియో మెంబర్లకు ఓటు హక్కు ఉంటుంది. జిల్లాలో నంద్యాల ఆర్డీఓ అఫీసులో 242 మంది ,ఆత్మకూరు ఆర్డీఓ అఫీసులో 165 మంది, డోన్ ఆర్డీఓ అఫీసులో 171 మంది స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఓటువేయను న్నారు. ఇందులో ఒక్కొక్కరికి అక్షరాల రూ.50 వేలు ముడుపులు ముట్టాయన్న అరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వంపై కొద్దిశాతం మంది సర్పంచులు, ప్రజాప్రతినిధులు వ్యతిరేకతతో ఉండడంతో వీరు ఎలా చేజారిపోతారోనన్న ఉద్దేశ్యంతో ఒక్కొక్క అభ్యర్థికి వేల రూపాయలు ముట్టచెప్పినట్లు అరోపణలున్నాయి. బరిలో దిగిన సర్పంచులు ఖర్చుపెట్టె స్థోమత లేకపోవడంతో వారు పోటీలో ఉండడం నామమాత్రంగా ఉండవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. కర్నూలు జిల్లాలోని ఇదే పరిస్థితి నెలకొంది.స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఎన్నికల సమయంలో గెలుపుల కోసం ఖర్చుచేసుకున్నామని ఈ ఎన్నికల్లో వచ్చిన మొత్తం నామమాత్రమేనని ఇందులో ఏమాత్రం సరిపోవడం లేదని కొంతమంది సర్పంచులు అవేదన వ్యక్తం చేశారు పార్టీ నిర్ణయానికి కట్టుబడి వైసీపీ అభ్యర్థి గెలుపుకు మార్గం సమగం అయినట్లేనని రాజకీయ పండితులు భావిస్తున్నారు.

## స్మశానవాటిక సమస్యలు పరిష్కారం

**– ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న వైసీపీ యువ నాయకులు కాటసాని ఓబుళరెడ్డి**

**– ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,కాటసాని ఓబుళరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపిన కమిటీ సభ్యులు**



**బనగానపల్లె,మార్చి12,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని హెడ్ పోస్టాఫీస్ వద్ద షియా మతస్తులకు చెందిన స్మశానవాటికలో నీటి వసతి లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని బనగానపల్లె పట్టణానికి చెందిన షియా యూత్ కమిటీ సభ్యులు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు,వైసీపీ యువ నాయకుడు కాటసాని ఓబుళరెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో యూత్ సభ్యులు చెప్పిన సమస్యను గత పది రోజుల క్రితం షియాల స్మశానవాటికలో గల సమస్యలను స్వయంగా యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి వెళ్లి అక్కడ పరిశీలించడం జరిగింది.అంతేకాకుండా స్మశానవాటిక ప్రహరిగోడ పడిపోవడంతో అనేక రకాల జంతువులు స్మశానవాటికలోకి వచ్చి పవిత్రతకు భంగం కలిగిస్తున్న విషయాన్ని కూడా కాటసాని ఓబుళరెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించిన కాటసాని ఓబుళరెడ్డి తన తండ్రి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి షియా స్మశానవాటికలో నీటి వసతి అలాగే ప్రహరిగోడ నిర్మించాలనే విషయాన్ని తెలిపారు.దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సంబంధిత అధికారులైన ఎంపిడివో ఏ.శివరామయ్య,గ్రామ పంచాయతీ కార్యనిర్వహణాధికారి ఖలీల్‌లకు అక్కడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించడంతో వెంటనే శాశ్వత మంచినీటి కుళాయిని ఏర్పాటు చేశారు.అదే విధంగా ప్రహరిగోడ నిర్మాణం కూడా మొదలు పెట్టడంతో షియా యూత్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,కాటసాని ఓబుళరెడ్డిలను పూలమాలలతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా షియా యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ షియా స్మశానవాటికలో ఉన్నటువంటి ప్రధాన సమస్య అయిన నీటి సమస్యను జేసీబీల ద్వారా శాశ్వత పరిష్కారం చేయడం జరిగిందని అలాగే పడిపోయిన ప్రహరిగోడ నిర్మాణం కూడా మొదలు పెట్టడం జరిగిందని అందుకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి వారి తనయుడు కాటసాని ఓబుళరెడ్డిలను పూలమాలతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని తెలిపారు.2024 ఎన్నికల్లో కాటసాని ఓబుళరెడ్డి వెంట నడిచి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గెలుపుకు కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో షియా యూత్ కమిటీ సభ్యులు ఆస్థాన రిజ్వాన్ అబ్బాస్ హుస్సేన్,ఆస్థాన అబ్బాస్ హుస్సేన్,ఎవరెస్ట్ స్కూల్ సాజిద్ హుస్సేన్,ఇక్బాల్ హుస్సేన్,అత్తార్ అఖిల్ హుస్సేన్,వాజీద్,దాదాబాషా, గోరేలాల్,సమీర్, సజ్జాత్,జహీర్,హుస్సేన్,ముజాహిద్ అబ్బాస్ హుస్సేన్,అలందార్ హుస్సేన్,సలీం తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఎమ్మెల్సీ ఎన్నికలు

**హాలహర్వి,మార్చి 12,ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం జరుగనున్నాయని తహశీల్దార్ మల్లికార్జున అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన హాలహర్విలో ఆయన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు,విద్యుత్ సౌకర్యం,అత్యవసర వైద్యసేవలు అందిస్తామని తెలిపారు. అంతేకాకుండ సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. మండలంలో మొత్తం 200మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈయన వెంట ఆర్ఐ రామారావు,విఆర్ఓ రామాంజనేయులు,ఎస్ఐ విజయ్‌కుమార్ తదితరులున్నారు.

## పదోతరగతి 100 శాతం ఉత్తీర్ణతకై ప్రత్యేక తరగతుల నిర్వహణ

**– హెచ్‌డబ్ల్యూఓ ఉస్మాన్**

**వెల్దుర్తి,మారి ్చ12,ప్రభాతవార్త :** పదోతరగతి విద్యార్థులు 100 శాతం ఉతీ ్ర్ణత సాధించేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని ఎస్సీ బాలురవసతిగృహ్ హెచ్‌డబ్ల్యూఓ ఉస్మాన్ అన్నారు.స్థానిక హాస్ ్టల్‌లో ఆదివారం విద్యార్థులకు తెలుగు వ్యాకరణం,గణితం,సైన్స్‌పై ప్రత్యేక బోధన కార్యక్రమం హెచ్‌డబ్ల్యూఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా హెచ్‌డబ్ల్యూఓ మాట్లాడుతూ జిల్లాకలెక్టర్,సాంఘికసంక్షేమశాఖ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్థన,బ్రహ్మయ్య, ఇమ్మానుయేల్ మోనార్క్,హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ స్కూల్ స్వీపర్స్ సమస్యలపై జరిగే ధర్నాను జయప్రదం చేయండి



**పత్తికొండ,మార్చి 12,ప్రభాతవార్త :** ఈ నెల 17వ తేదీన ఏపి ప్రభుత్వ స్కూల్ స్వీపర్స్ సమస్యలపై విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్ కృష్ణయ్య, తాలుక అధ్యక్ష,కార్యదర్శులు జి నెట్టికంటయ్య,ఎం రంగన్నలు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని స్థానిక చదువుల రామయ్య భవన్ నందు ఏపి ప్రభుత్వ స్కూల్ స్వీపర్స్,ఆయాల తాలుక సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానుద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో స్కూల్,బాత్‌రూంలు శుభ్రంగా ఉంచి పిల్లలకి అంటువ్యాధులు వ్యాపించకుండ చేస్తున్నారన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుటకు స్కావెంజర్స్‌గా పలువురు గ్రామీణ మహిళలను ప్రభుత్వం నియమించిందని 2018నుండి ఇప్పటివరకు చాలామందికి వేతనం 2007 వందల మందికి బకాయి ఉందని స్కావెంజర్స్‌గా ఉన్నవారిని కార్మికులుగా గుర్తించాల్సి వస్తుందని వీరికి కార్మిక చట్టాలు వర్తిస్తాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వీరిని ఆయాలు అని పేర్లు మార్చిందన్నారు. పాఠశాలలో పారిశుద్ద్య పనులు మలమూత్ర విసర్జన,రోడ్లు శుభ్రపరిచే కార్మికులను ఆయాలుగా కాకుండ స్కావెంజర్స్‌గా గుర్తించి కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. జీఓ 108ప్రకారం రూ.11500లు వేతనం ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. ఉద్యోగ భద్రత,గుర్తింపు కార్డులు తదితర డిమాండ్ల సాధనకై చలో విజయవాడ ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశం స్కావెంజర్స్ యూనియన్ నాయకురాలు సుంకమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో స్కావెంజర్స్ సభ్యులు లక్ష్మీదేవమ్మ,ఉమా,వరలక్ష్మి,అమరావతి, ప్రమీలమ్మ,లక్ష్మమ్మ, శారదమ్మ,అనిత, రామాంజనమ్మ తదితరులున్నారు.

## నాణ్యతకు తిలోదకాలు

**– 6నెలలకే రైతుభరోసా కేంద్రం పై పెచ్చులూడి పడిన వైనం : తృటిలో తప్పిన ప్రమాదం**




**హాలహర్వి,మార్చి 12,ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతంలోని రైతులకు వ్యవసాయ సలహాలు,సూచనలు,ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే అధికారుల పర్యవేక్షణ లోపం..కాంట్రాక్టర్ల కక్కుర్తికి..కొత్తగా నిర్మించిన రైతుభరోసా కేంద్రాలు నాణ్యత లోపం వల్ల నిర్మించిన 6నెలలకే శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. వివరాల్లోకి వెళితే హాలహర్వి మండల పరిధిలోని విరుపాపురం గ్రామంలో గత 6నెలల క్రితం దాదాపు రూ.25లక్షలతో రైతుభరోసా కేంద్రాన్ని నిర్మించారు. అయితే అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల కాంట్రాక్టర్ల కక్కుర్తికి నిర్మించిన ఆరు నెలలకే రైతుభరోసా కేంద్రం పై పెచ్చులు ఊడిపడ్డాయి. దీంతో వ్యవసాయ సిబ్బంది ఆందోళన చెందారు. పై పెచ్చులూడి పడిన సమయంలో రైతుభరోసా కేంద్రంలో సిబ్బంది ఎవరు లేకపోవడంతో తృటిలో ప్రమాదం తప్పిందని ప్రజలు అంటున్నారు. దాదాపు రూ.25లక్షల వ్యయంతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం ఆరు నెలలకే పై పెచ్చులు ఊడి పడడం విడ్డూరంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. అధికారులు,కాంట్రాక్టర్లు కుమ్మకై తూతూమంత్రంగా పనులు చేసి నిధులు స్వాహా చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆర్‌బికె కేంద్రాలు ఏర్పాటు చేస్తే నిబంధనలకు విరుద్దంగా కాంట్రాక్టర్లు పనులు చేపట్టి నాసిరకంగా పనులు చేసి చేతులెత్తేశారని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుభరోసా కేంద్రంలో పైపెచ్చులు ఊడిపడిన దానిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**హొళగుంద,మార్చి 12,ప్రభాతవార్త :** నేడు జరిగే పట్టభద్రులు,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహశీల్దార్ హుసేన్‌సాబ్,ఎస్ఐ అబ్దుల్ జహీర్,ఆర్ఐ దినోజ్ రాజ్‌కుమారన్,ఎన్నికల అధికారి లక్ష్మీనారాయణలు తెలిపారు. ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్,తాగునీరు,కుర్చీలు,టేబుళ్ల తదితర అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మండలంలో మొత్తం పట్టభద్రులు 521,ఉపాధ్యాయులు 6మంది ఉన్నారని తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చన్నారు.

## ఘనంగా వైసిపి పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**హొళగుంద,మార్చి 12,ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మండల కేంద్రమైన హొళగుందలో ఘనంగా జరిగాయి. మండల కన్వినర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసా,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్పలు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వసంతాలు పూర్తి చేసుకుని 13వ వసంతంలోకి అడుగు పెట్టిన శుభసందర్బంగా వైసిపి నాయకులు,కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఆవిర్భావ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున,రామకృష్ణ,కెంచప్ప,ఎస్‌కె గిరి,మౌనేషన్,మల్లయ్య,మార్లమడికి సర్పంచ్ తనయుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 22నుండి జాతీయ స్థాయి మహిళా కబడ్డీ పోటీలు

**– నిర్వాహక కమిటీ చైర్మన్ కడమకుంట్ల అమర్‌నాథ్‌రెడ్డి**

**తుగ్గలి,మార్చి 12,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కడమకుంట్ల గ్రామంలో శ్రీ చౌడేశ్వరిదేవి ఉగాది ఉత్సవాల సందర్భంగా మార్చి 22,23వ తేదీల్లో జాతీయ స్థాయి మహిళా కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ చైర్మన్ కడమకుంట్ల అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జాతీయ స్థాయి మహిళా కబడ్డీ పోటీలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను రాష్ట్ర అడ్‌హాక్ కమిటీ కబడ్డీ చైర్మన్,పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మల చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. కబడ్డీ పోటీలను రాష్ట్ర అడ్‌హాక్ కమిటీ కబడ్డీ చైర్మన్,ఎమె ్మల్యే శ్రీదేవమ్మలు ప్రారంభిస్తారన్నారు. ఈ కబడ్డీ పోటీలకు ముఖ్యఅతిథులుగా కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్‌కుమార్,శ్రీశైలం ఎమ్మెల్యే చక్రపాణిరెడ్డి,ఏపి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి,పత్తికొండ రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి,జొన్నగిరి ఎస్ఐ రామాంజనేయులు పాల్గొంటారన్నారు. ఈ పోటీల్లో మొదటి విజేతకు వైసిపి నాయకుడు కడమకుంట్ల అమర్‌నాథ్‌రెడ్డి రూ.75వేలు,2వ విజేతకు వైసిపి నాయకుడు రాతన ఉమామహేశ్వర్‌రెడ్డి రూ.50వేలు,3వ విజేతకు కడమకుండ్ల సచివాలయ వాలంటీరు రూ.30వేలు,4వ విజేతకు బాసాని లక్ష్మినారాయణరెడ్డి,బాసాని రామ్మోహన్‌రెడ్డిలు రూ.20వేలు,5వ విజేతకు మాజీ ఎంపిటిసి ఎం రామాంజనేయులు రూ.10వేలు నగదు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కబడ్డీ పోటీలకు వచ్చిన క్రీడాకారులకు ఎంపిటిసి ఆవుల ఆదిలక్ష్మి,ఫీల్డ్ అసిస్టెంట్ ఆవుల రమేష్,రెవెన్యూ ఉద్యోగి మద్దికెర మహేష్‌లు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మారిక రాజశేఖర్,ఎస్ అల్లా బకాష్‌లు మ్యాట్ ఇస్తారని, కె శివన్న ఆచారి షీల్డ్ కోసం రూ.10వేలు ఇస్తారని,ఎస్ చాంద్‌భాషా,మిద్దె నాగేంద్ర,కాయల సుదర్శన్‌లు మైక్ సెట్ కోసం రూ.10వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కేశవయ్య,తిరుమలాచారి,కాయల ఓబులేష్,కాయల రామకృష్ణ,అశోక్ నాయక్,బాబు నాయక్,ఉన్ని గొర్ల బ్రదర్స్,ప్రసిద్దుల వెంకటరాముడు తదితరులు టోర్నమెంట్ రవాణా ఖర్చులు బరాయిస్తారన్నారు. బెస్ట్ రైడర్‌కు తలారి చౌడప్ప రూ.1016లు,బెస్ట్ డిపెండర్‌కు బి సుధాకర్ రూ.1016లు,బెస్ట్ ఆల్‌రౌండర్‌కు మిద్దె శ్రీరాములు రూ.1016లు,అలాగే ఏపిఎండిసి ఉద్యోగులు రూ.15వేల నగదు ఇవ్వడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకై 7780248219,6281999137 సంప్రదించాలని కోరారు.

## సంక్షేమ జననేత జగన్

**– ధృడసంకల్పంతో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం**

**– ఎమ్మెల్యేకాటసాని రాంభూపాల్‌రెడ్డి**

**నంద్యాల క్రైం, మార్చి 12, ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమాల జన నేత రాష్ట్రముఖ ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన పాలనలో రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందని పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 12 వసంతాలు పూర్తిచేసుకొని 13వ వసంతంలోకి అడుగువేస్తున్న సందర్భంగా నంద్యాల పట్టణంలోని నూతనంగా జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. అనంతరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను అవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో జరిగిన సాధారణ ఎన్నికల్లో 151 అధిక సీట్లను హస్తగతం చేసుకున్న విజయసారథుడని గుర్తుచేశారు. ప్రజాసంకల్ప యాత్రలో నేను విన్నాను, చూశాను అన్న నేపథ ్యంలో అన్నివర్గాల ప్రజలకు ధృడసంకల్పంతో సమన్యాయం, సామాజిక న్యాయం అందించేందుకు నవరత్నాలకు శ్రీకారం చుట్టామన్నాని నేడు నవరత్నాలు ప్రజల సంక్షేమానికి దోహదపడుతున్నాయని తెలిపారు. తన సంక్షేమమే ప్రజాసంక్షేమంగా భావించిన ముఖ్యమంత్రి ప్రజలకు ఎంతో మేలుచేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో పాణ్యంమాజీ జడ్పీటిసి సూర్యనారాయణరెడ్డి, వైసీపీ నాయకులు జగన్ ప్రసాద్, ఏపీఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు శశికళరెడ్డి, నాగరాజు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికలు

**– జోనల్ అధికారి సునీత**

**ఆలూరు,మార్చి 12,ప్రభాతవార్త :** పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల జోనల్ అధికారి సునీత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు టీచర్స్,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయన్నారు. పట్టణంలోని జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. టీచర్స్ స్థానానికి 445ఓట్లు, పట్టభద్రుల ఓట్లు 1175ఉన్నాయన్నారు.

## మోటర్ పైప్‌లైన్ పనులు పూర్తి

**– సర్పంచ్ చలవాది రంగమ్మ**

**హొళగుంద,మార్చి 12,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌ల ఆద్వర్యంలో ఆదివారం మోటర్‌కు పైప్‌లైన్‌లు బిగించించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదరి ్శ రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో వేసవికాలం దృష్టిలో ఉంచుకుని నీటిఎద్దడి తలెత్తకుండ చూస్తామన్నారు. 10హెచ్‌పి,20హెచ్‌పి మోటర్లు కాలిపోయిన విషయం పాఠకులకు విధితమే. అయితే వెంటనే మరమత్తులు చేయించి గ్రామస్తులకు నీటిని సరఫరా చేశామన్నారు. గ్రామస్తులు పైప్‌లైన్ లీకేజీలు,తాగునీటి సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామస్తులు తమకు పూర్తి సహకారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి, వాటర్‌మెన్‌లు గోపాల్,యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికల ఏర్పాట్లు పూర్తి-తహశీల్దార్ రాజేశ్వరి

**– వెల్దుర్తి బాలికల ఉన్నతపాఠశాలలో పోలింగ్ కేంద్రాల పరిశీలన**

**వెల్దుర్తి,మారి ్చ12,ప్రభాతవార్త :** రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల ఏర్పాట్లు పూర్తి అయ్యాయని మండల తహశీల్దార్ రాజేశ్వరి అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తి బాలికల ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఆమె ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి,రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల కేంద్రం పిఎస్ నెం.289లో,ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల కేంద్రం 138 అని అన్నారు.ఉదయం 8 గంటలకే పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఉపాధ్యాయుల ఎన్నికల విధులకు సంబంధించి పిఓ ఎస్.హరీష్,ఏపిఓ డి.తాయప్రకాష్,ఇతర పిఓ వెంకటసుబ్బయ్య ,ప్రవల్లిక,పట్టభద్రుల ఎన్నికల విధులకు సంబంధించి పిఓ రాజేష్‌కుమార్,ఏపిఓ ఆయూబ్‌ఖాన్,ఓపిఓ కిరణ్‌కుమార్,సుచ్చరిత,సౌజన్యలు ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో సరే ్వయర్ హేమంత్‌రెడ్డి,ఆర్ఐ అబ్దుల్‌కలాం,విఆర్వో రామక్రిష్ణారెడ్డి,పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

:-సిఐ శ్రీనివాసులు



మంత్రాలయం, మార్చి 12,ప్రభాతవార్త:నేడు జరిగే ఎంఎల్‌సి ఎన్నికలకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ శ్రీనివాసులు ఆదివారం విలేకరులకు తెలిపారు.స్థానిక హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను పరిశీలించారు.పోలీస్ స్పెషల్ పార్టీ,మొబైల్ పార్టీ,ఒక ఏఎస్ఐ,ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్ళు,8 మంది కానిస్టేబుళ్ళు,నలుగురు మహిళా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.కాబట్టి పట్టభద్రులు,ఉపాధ్యాయులు తప్పకుండా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను పరిశీలించారు.వీరివెంట ఎస్ఐ వేణుగోపాల్‌రాజు,తహశిల్దార్ చంద్రశేఖర్,ఏఎస్ఐ ఆనంద్‌రెడ్డి ఉన్నారు.

## హాసన్ పీరా దర్గా తాత సన్నిధిలో ఉలిగయ్య



తాత వారిని దర్శించుకుంటున్న ఉలిగయ్య, నాయకులు

కౌతాళం, మార్చి12, ప్రభాతవార్త ; మండలంలోని నదిచాగి గ్రామంలోని హాసన్ పీరా తాత ఉరుసులో ఆదివారం మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య పాల్గొన్నారు. దర్గాలో ప్రార్థనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాసన్ పీరా దర్గాను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. దర్గా అభివృద్ధికి మున్ముందు తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత నాయకులు లక్కేగోవిందు, వెంకటేష్, క్రిష్ణా, వీరలింగ, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.


## రోజురోజుకూ వైఎస్సార్సీ పార్టీకి పెరుగుతున్న ఆదరణ



కౌతాళం, మార్చి12, ప్రభాతవార్త ; రోజురోజుకూ ప్రజల్లో వైఎస్సార్సీ పార్టీకి ఆదరణ పెరుగుతుందని వైఎస్సార్సీపీ మండల నాయకులు దేశాయిప్రహ్లాద ఆచారి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మండలకేంద్రమైన కౌతాళంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల నాయకులు దేశాయిప్రహ్లాద ఆచారి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించిన అనతికాలంలోనే ప్రజల మన్ననలు పొందిందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ ఆధ్వర్యంలో పేద రైతు కుటుంబాలను ఆదుకున్నాడన్నారు. 2019 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో విజయం సాధించడం జరిగిందన్నారు. నేటికీ ప్రజల్లో ఆదరణ తగ్గలేదని, వచ్చే ఎన్నికల్లో మరోసారి వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు కానున్నదని చెప్పారు. నేడు పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్‌దినకర్, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, ఉరుకుంద దేవస్థానం బోర్డు మెంబర్ వెంకోబా, వడ్డే రామన్న, ఉమాపతి, సమ్మద్, మాజీ ఎంపీటీసీ సాద్రిబసవ, మాజీ సర్పంచ్ అవతారం, చిన్న ఉసేని, వడ్డే అంజి, ఉలిగప్ప, ప్రహ్లాద్‌రెడ్డి, వార్డుమెంబర్ రామకృష్ణ, జగదీష , ఎస్.రాముడు, మదిరె వెంకటేష్, నర్సిరెడ్డి, మల్లయ్య, శ్రీశైలం, వీరేష , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

గోనెగండ్ల మార్చి 12 ప్రభాతవార్త : పట్టబద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు మండల కేంద్రమైన గోనెగండ్లలో సర్వం సిద్ధం చేసినట్లు తహాశీల్దార్ వేణుగోపాల్,ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టబద్రులకు 247,247/ఎ రెండు కేంద్రాలను,ఉపాధ్యాయులకు 128 పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.పట్టబద్రులు ఓట్లు 1516, ఉపాధ్యాయుల ఓట్లు 46 ఉన్నాయన్నారు. ఆదివారం గోనెగండ్లలోని పోలింగ్ కేంద్రాలను అధికారులు పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుదని ఎస్ఐ తిమ్మారెడ్డి తెలిపారు.



## ఓటింగ్ ప్రక్రియ నిష్పక్షపాతంగా, స్వేచ్ఛా వాతావరణంలో జరపాలి

నంద్యాల, మార్చి 12, ప్రభాతవార్త: ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావ్వు ఇవ్వకుండా అత్యంత చురుకుగా వ్యవహరించి పోలింగ్ సజావుగా జరపాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ పోలింగ్ అధికారులను అదేశించారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు పోలింగ్ కేంద్రాలకు తరలిస్తున్న పోలింగ్ సామాగ్రీ, సిబ్బందిని ఎస్పీ రఘువీర్‌రెడ్డితో కలిసి పర్యవేక్షించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ పోలింగ్ విధుల్లో ఉన్న అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని చిన్న పొరపాట్లకు తావ్వు ఇవ్వకుడా పోలింగ్ నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులను అదేశించారు. పోలింగ్ మెటీరియల్‌తో పాటు అన్నిరకాల ధృవపత్రాలను తీసుకున్నారా అని ప్రశ్నిస్తు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసి బస్సులో జంబో బ్యాలెట్ బాక్స్‌ల అమర్చే విధానంతో పాటు పోలింగ్ సిబ్బంది తరలివెళ్తున్న దృశ్యాలను పరిశీలించారు. కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్‌లో కంట్రోల్ రూం నుంచి మూడు డివిజన్లలో పోలింగ్ కేంద్రాల్లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. నోడల్ అధికారులకు కంట్రోల్ రూం నుంచే పర్యవేక్షిస్తు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను కంట్రోల్ రూం నుంచి పర్యవేక్షించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. సమావేశంలో డిఆర్వో పుల్లయ్య, నోడల్ అధికారులు తదితరులు పాల్గొనా న్నరు.



డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పర్యవేక్షించిన జిల్లా కలెక్టరు

## ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం



బనగానపల్లె, మార్చి12, ప్రభాతవార్త: వైఎస్సార్‌సీపీ స్థాపించి నేటికి 12వసంతాలు పూర్తి చేసుకుని 13వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వారి స్వగృహం నందు ఆదివారం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తల మధ్య ఎమ్మెల్యే కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నాడు ప్రజల కోసం ప్రజలకు ఇచ్చిన మాట కోసం ఢిల్లీ పెద్దలను ఎదిరించి వైఎస్సార్‌సీపీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించారన్నారు.అదే విధంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ మృతితో ఆయన అభిమానులు గుండెఆగి మృతి చెందిన కుటుంబాల ఓదార్పు కోసం ముందుకుసాగి ప్రజలు మెచ్చిన ప్రభుత్వ పాలన అందించాలనే లక్ష్యంతోనే 2011సంవత్సరం మార్చి 12వ తేదిన ప్రజల మధ్యన పుట్టిన పార్టీనే యువజన శ్రామిక రైతు పార్టీ ఆవిర్భావం చెందిందన్నారు.నేటి వైఎస్సార్‌సీపీ 12వసంతాలు పూర్తి చేసుకుని 13వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి అభిమానులు,కార్యకర్తలు,నాయకుల మధ్య కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు.ఈ 12సంవత్సరాల కాలంలో వైఎస్సార్‌సీపీ అభిమానులు,కార్యకర్తలు, నాయకులు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఎలాగైనా ముఖ్యమంత్రిగా మన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలనే లక్ష్యంతోనే ఒక సైనికుని వలే పార్టీ కోసం కష్టపడి ముఖ్యమంత్రి పీఠాన్ని మన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందించడం జరిగిందని చెప్పారు.మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి కులాలకు,మతాలకు,పార్టీలకు,రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలనే ఒకే ఒక లక్ష్యంతో ముందుకు సాగుతూ ప్రజారంజక పరిపాలన అందిస్తున్నారని తెలిపారు.వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీని నమ్ముకున్న ప్రతి నాయకుడికి,ప్రతి కార్యకర్తకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అబ్దుల్ ఫైజ్,ఉమ్మడి జిల్లాల ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు గోపవరం గోపాల్‌రెడ్డి,భానుముక్కల పరపతి సంఘం అధ్యక్షులు నీలి శ్రీనివాసులు,ఎంపిటిసి వెంకటసుబ్బయ్య,అంబటి రవిరెడ్డి,సైకిల్‌షాపు మహబూబ్‌వలి, ఎవరెస్ట్‌బాబు,ఈసారి ఎల్లయ్య,వార్డుమెంబర్ కుమ్మరి సురేష్,దేవుడు,తిరుపాల్ గౌడ్,టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రిన్స్ టైలర్ బాషా,రామకృష్ణాపురం రవి,బనగానపల్లె మండల బలిజ సంఘం అధ్యక్షులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు,కటికవానికుంట మోహన్‌రెడ్డి,గౌస్‌పీరా,పెద్దన్న అమీర్,గోరేసా,షాకీర్,బలిజ కృష్ణ,విశ్రాంత ఉపాధ్యాయుడు రామసుబ్బయ్య,బలిజ కిట్టు,అహమ్మద్ హుస్సేన్,సుబ్బరాయుడు గౌడ్,కైప మహేష్,మెకానిక్ హైదర్ నవాజ్,మీసేవా కృష్ణ,టైలర్ ఉసేన్‌సా,ఆస్థానం సాజిద్ హుస్సేన్,పెద్దన్న,గౌండా మాబాషా,గౌండా మహబూబ్ బాషా,వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫెయిల్ అయిన వ్యక్తి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు

### -మండలంలో వంద నకిలీ సర్టిఫికెట్లతో ఓట్లు నమోదు?

నంద్యాల, మార్చి 12, ప్రభాతవార్త: నంద్యాల జిల్లా పరిధిలోని కొందరు రాజకీయ నాయకులు తప్పుడు సర్టిఫికెట్లతో గ్రాడ్యుయేట్ ఓటర్లుగా నమోదుచేసుకున్న సంఘట అలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈవిషయంపై సోషల్ మీడియాలో వార్త హాల్‌చల్ చేస్తోంది. వివరాల మేరకు పాణ్యం మండలంలోని కొండజూటూరు గ్రామంలో ఓ వ్యక్తి ఇంటర్ ఫెయిల్ అయి పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసినట్లు ఓ నాయకుడు ఓటునమోదుచేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెవిన్యూ అధికారులు నకిలీ సర్టిఫికెట్లతో ఓట్లు నమోదుచేయడం ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈవిషయంపై సోషల్ మీడియాలో అతని సీరియల్ నంబరు, ఇంటినంబరు, బిఎస్‌జి నంబరు హాల్‌చల్ చేస్తోంది. ఓటు నమోదుచేసిన పాణ్యం తహాశీల్దార్ కార్యాలయ సిబ్బంది ఏమి సమాధానం చెబుతారని ప్రజా నాయకులు పేర్కొంటున్నారు. ఈసంఘటనపై న్యాయవాది బాలస్వామి ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఎన్నికల అనంతరం కూడ ఈవిషయంపై హైకోర్టు పీల్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు.

**అర్హతలేకున్నా ఓటు వేస్తే శిక్షార్హులు:** పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బోగస్ ఓట్లు అధికంగా నమోదు అయినట్లు పలు ఫిర్యాదులు అందుతున్నాయి. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌తో పాటు బూత్ లోపల, వెలుపల విడియోగ్రాఫర్‌ను కూడ ఏర్పాటు చేస్తున్నారు. ఒకరిస్థానంలో మరోకరు దొంగ ఓటు వేసేందుకు వస్తే కఠిన చరయలు తీసుకుంటామని పోలీస్ అధికారులు పేర్కొంటున్నారు. అర్హత లేకుండ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు నిరూపణ అయితే ఆ వ్యక్తిపై క్రిమినల్‌కేసు నమోదుచేయవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం దీనిపై చర్యలు తీసుకునేందుకు అస్కారం ఉంది.

## నిష్పక్షపాతంగా విధులు నిర్వహించండి



నంద్యాల క్రైం, మార్చి 12, ప్రభాతవార్త: పోలీస్ కర్తవ్య విధి నిర్వహణలో నేడు జరగనున్న ఎమ్మెల్సీ పట్టభద్ర ఎన్నికల్లో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని నంద్యాల టౌన్ డిఎస్పీ సి మహేశ్వర్‌రెడ్డి సూచించారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు. పోలీస్‌రికార్డులు ఎన్నికల నియమ నిబంధనలు తప్పక అమలుపరచాలన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరం వరకు ఏవరి గుమికూడకుండా చుసుకోవాలి. కేంద్రం లోపలికి నిషేదవస్తువులు మొబైల్‌ఫోన్స్, ఐప్యాడ్, ట్యాబ్స్ ఎలక్ట్రానిక్ వస్తువులు, అగ్గిపెట్టె, రసాయనిక వస్తువులు, వాటర్‌బాటీళ్లు తీసుకుపోకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి. ఓటర్లను క్యూలైన్‌తో పాటించేవిధంగా చూడాలి. ఓటర్లను పూర్తిగా తనిఖీచేసి స్లిప్పు,మరియు ఇచ్చిన ఏదైనా ఒరిజినల్ గుర్తింపుకార్డు మాత్రమే ఉంటేనే కేంద్రాల్లోకి అనుమతి ఇవ్వాలని తెలిపారు. ఎన్నికల డిస్టబ్యూషల్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లు తరలింపు సమయంలో రూట్‌మొబైల్ పార్టీ సిబ్బంది అయా బస్సులకు రక్షణగా ఉంటే బ్యాలెట్ బాక్సులను సురక్షితంగా పోలింగ్ కేంద్రాలకు చేర్చాలన్నారు. ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉంటూ సమయ స్ఫూర్తితో ఎన్నికల విధులు నిర్వహించాలని డిఎస్పీ తెలిపారు. పోలింగ్‌సందర్భంగా 144సెక్షన్ అమలులో ఉంటుంది. ఏవరైనా పోలింగ్ బూత్‌ల్లో విడియోలు, పోటోలు తీసినా, సోషల్‌మీడియా ప్లాట్‌ఫాంలో పోస్టుచేస్తే చట్టపరమైన చర్యలుంటాయన్నారు.

## నేడే పోలింగ్....పోల్ మేనేజ్‌మెంట్‌లో అన్ని పార్టీలు బిజి... బిజి...



నంద్యాల విద్య, మార్చి 12, ప్రభాతవార్త: ఉపాధ్యాయ, పట్టభద్రుల, శాసన మండలి పోలింగ్‌కు సర్వం సిద్ధమయింది. జిల్లాలో పట్టభద్రుల మొత్తం 54,929 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా ఉపాధ్యాయుల ఓట్లు 4,426 ఓట్లు ఉన్నాయి. గ్రాడ్యుయేట్లకు 61 పోలింగ్ స్టేషన్లు, టీచర్లకు 30 పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికి ఓటర్లను కొనుగోలు చేసేందుకు అన్నిరకాల పార్టీలు కసరత్తులు ముమ్మరం చేస్తున్నాయి తక్కువ మెజార్టీతో గెలిచేందుకు అభ్యర్థులు పోటాపోటీ పడి ఓటర్లకు డబ్బులు పంచే కార్యక్రమాన్నిచేపడుతున్నారు. పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లు వినియోగించుకోవడంలో మనం గెలవాలనే అభ్యర్థికి ఒకటవ నంబరు వేసి వదిలివేయడం వల్ల ఆ అభ్యర్థికే నష్టం జరుగుతుందన్న ప్రచారం జరుగుతుంది. గెలవాలనే వ్యక్తి ఏదో ఒక రౌండ్‌లో ఎలిమినేట్ అయితే మనం ఖచ్చితంగా ఓడిపోవాలనే వ్యక్తికి ఆది మేలుజరగవచ్చు. కాబట్టి మనం ఓడిపోవాలనే వ్యక్తికి వ్యతిరేకంగా మన ఓటు పనిచేయాలంటే కనీసం ఒకటి నుంచి ఐదు మందికి ఆర్డర్ అఫ్ ప్రయార్టీలో ఓడిపోవాలనే వ్యక్తికి కాకుండా మిగతా అభ్యర్థులకు అర్డర్ అఫ్ ప్రయార్టీలో నంబరు వేయడం వల్ల మన ఓటు మనం ఓటమికోరే వారికి వ్యతిరేకంగా పనిచేసే అవకాశం ఉంటుంది నేడు ఎన్నికలు జరగనున్నప్పటికి పట్టణంలోని పలువార్డుల్లో ఉన్న పట్టభద్రుల ఓటర్లకు స్లిప్పులు అందకపోవడం విశేషం. బ్యాలెట్ పేపర్‌ను మడతపెట్టె విధానంలో ఏవరు తప్పుగా వ్యవహారించకూడదు. పోలింగ్ అధికారి ఇచ్చిన పెన్నుతోనే నంబరు 1, 2, 3, 4 అని వేయాలి. మిగతా ఏ అక్షరాలు రాసినా ఆ బ్యాలెట్ పేపరు చెల్లుబాటు కాదు.

## అనారోగ్యంతో యువకుడు మృతి



కౌతాళం, మార్చి12, ప్రభాతవార్త ; మండలకేంద్రమైన కౌతాళంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో నివసిస్తున్న ఖాదర్‌బాషా కుమారుడు యాసిన్(20) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. పుట్టుక నుంచే యాసిన్ గుండెకు రంధ్రం ఉండడంతో పలు ఆస్పత్రుల్లో వైద్యం చేయించారు. అయినా నయం గాకపోవడంతో మృతిచెందాడని కుటుంబ సభ్యుతు తెలిపారు. చేతిలో పైస కూడా లేకపోవడం అటు కొడుకును బతికించుకోలేక 18 రోజులు చావుతో కొట్టుమిట్టాడుతూ యాసిన్ మృతిచెందాడని వారు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## రైతులకు అందుబాటులో శనగ కొనుగోలు కేంద్రాలు



మిడుతూరు, మార్చి12, ప్రభాతవార్త ; రైతుల సౌకర్యం దృష్టిలో పెట్టుకొని వారికి అందుబాటులో ఉండేవిధంగా గ్రామాల్లో శనగల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు సింగిల్‌విండో చైర్మన్ నాగతులసిరెడ్డి అన్నారు. ఆదివారం పీరుసాహెబ్‌పేట గ్రామంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగతులసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల ద్వారా ఏదైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే తమదృష్టికి తీసుకొని వస్తే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నభిరసూల్, సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి, కైప శ్రీధర్‌రెడ్డి, ఉప సర్పంచ్ తువ్వా లోకేశ్వర్‌రెడ్డి, వైకాపా నాయకులు జగదీష , జగన్‌మోహన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## పేద యువతుల వివాహానికి డాక్టరు రామిరెడ్డి చేయూత



కోవెలకుంట్ల,మార్చి 12,ప్రభాతవార్త : అయన ఒక ప్రవేటు డాక్టరు నాదలు, అర్థనాదులు, పేద విద్యార్థులు, ఎవరు వెళ్లి అర్థించిన ఇంత వరకు లేదు రేపు రా, మాపు రా లనే మాట అయన నోట రాదుముఖ్యంగా పేద యువతులు వివాహాలు చేసుకుంటున్నామంటే సరి ఇప్పుడు లేదు అనే మాట రాదు అయన ఎవరో కాదు వైసిపి సీనియర్ నాయకుడు ఉమ్మడి జిల్లాల డాక్టర్ల సంఘం అద్యక్షులు గౌరుగారి రామిరెడ్డి. అనంతరము డాక్టర్లు ఇద్దరు విడి పోయి రామిరెడ్డికొత్తం బస్టాండు ఎదురుగా క్లీనిక్ ఏర్పాట్లు చేశారు.డాక్టరు వృత్తి చేస్తునే రాజకీయంగా కూడా ఈయన రానించారు. . అనంతరము1987లో మండలాల ఏర్పాట్లుతో మండల అద్యక్షునిగా తెలుగు దేశం పార్టి గుర్తుపైన పోటీ చేశారు అటు తర్వాత రాజకీయ పరిమాణల దృశ్య ఎంఎల్ఎగా కూడా అఫర్ వచ్చింది.అయితే ఈయన దానిని తిరస్కరించారు. అనంతరము తెలుగు దేశం పార్టిలో చాలా కాలం పాటు కొనసాగారు. అయితే 2014లో చిన్న పాటి సమస్య రావడముతో 2019లో వైసిపి పార్టి తీర్థము పుచ్చుకున్నారు.నాటి వైసిపిలోనే కొనసాగుతున్నారు. ఇటీవల కుందూ నది ఒడ్డున రూ 40లక్షదాకా ఖర్చు చేసి అందమైన పార్కును ఏర్పాట్ల చేశారు దానికి ఈయన పేరునే ఏర్పాటు చేశారు అయమన వద్దకు ఎవరు వెల్లిన అడిగన ఇంత వరకు కాదు లేదు అనే మాట రాలేదు. ముఖ్యంగా పేద యువతుల వివాహాలు లేదు అనకుండ అడిగన వారికి రూ 5000అర్థిక సహాయం చేస్తున్నారు,. అందులో బాగంగా అదివారము స్వామి నగరులో ఉన్న కోనాపురము మద్దమ్మ,మారెన్న కుమార్తె మంజుల వివాహానికి రూ 5000అలాగే లక్ష్మిదేవి,వెంకటేశ్వర్లుకుమార్తె సంపూర్ణకు రూ 5000వంతున రూ 10000అర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అమడాల బాస్కరరెడ్డి రఘు,బందెల ఓబులేసులు పాల్గొన్నారు.

## ఘనంగా వై.యస్.సి.పి. ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నందికొట్కూరు,మార్చి 12,ప్రభాతవార్త: పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో వై.యస్.ఆర్.సి.పి.12 ఏళ్ళు పూర్తి చేసుకొని 13లోకి అడుగుపెడుతున్న సంధర్భంగా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ దివంగత నేత వై.యస్.రాజశేఖర్‌రెడ్డి కాంస్య విగ్రహానికి పాలాభిషేకం చేసి నాయకులు అభిమానుల మధ్య భారీ కేక్ కట్‌చేసి స్వీట్లను పంపిణి చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు,బ్రెడ్లు, అలాగే వృద్దాశ్రమంలోని అనాధలకు అన్నదానం చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు తండ్రికి తగ్గ తనయుడుగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలు మెచ్చే పాలన చేస్తు అందరి మన్ననలు పొందుతున్నాడని, ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సష్టించిన మొక్కఓని దీక్షతో తన పాదయాత్రలో ఇచ్చిన హామీలను మూడు ఏళ్ళలోనే 95శాతం పూర్తి చేశాడని, అలాగే హామి ఇవ్వనివి కూడ నెరవేర్చిన ఘనత సి.యం.కే దక్కుతుందన్నారు. ప్రజలు కూడ ఆయనపై నమ్మకంతో 151 సీట్లు ఇచ్చారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అన్ని రాష్ట్రాలు మనవైపు గర్వంగా చూసేలా వాలెంటరీ వ్యవస్థ, సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకే పాలన తెచ్చి, పార్టీలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఇస్తున్న వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డికి 2024లో 175 సీట్లు ఇచ్చేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దు అకాడమీ డైరెక్టర్ అబ్దుల్‌షుకూర్,రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ జి.రమాదేవి, సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య, జిల్లా ఎస్సీ.ఎస్టీ సెల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు దిలీప్‌రాజ్, జిల్లా విభాగం అధ్యక్షులు సగినేల వెంకటరమణ, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి డా.వనజ, కౌన్సిలర్లు జాకీర్‌హుశ్శేన్, ధర్మారెడ్డి, వైకాపా నాయకులు దేశెట్టి శ్రీనువాసులు, తమ్మడపల్లి విక్టర్, ఇనయతుల్లా, దామగట్ల ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న హకోర్టు జడ్జి

**- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జడ్జి - జడ్జిని ఆశీర్వదించిన పీఠాధిపతి**




మంత్రాలయం,మార్చి 12,ప్రభాతవార్త:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామిని తెలంగాణ హైకోర్టు జడ్జి నవీన్‌రావు ఆదివారం దర్శించుకున్నారు.వీరికి శ్రీమఠం అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొనిమంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మెమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

## వైయస్ఆర్‌సీపీ ప్రస్థానం ఒక చరిత్ర - బి వై రామయ్య



కర్నూలు మున్సిపల్, మార్చి 12, ప్రభాతవార్త: గడిచిన 12 ఏళ్ళ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం ఒక చరిత్ర అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, నగరమేయర్ బి వై రామయ్య పేర్కొన్నారు. ఆదివారం వైయస్ఆర్ కాంగ్రెస్ పారీ 12 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి బి వై రామయ్య, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కోడుమూరు పరిశీలకులు మలికిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా బి వై రామయ్య మాట్లాడుతూ తెలుగు రాజకీయాల్లో వైసీపీ ఒక సంచలన పార్టీ అని తండ్రి మరణం తరువాత చోటుచేసుకున్న పరిణామాలతో రాజకీయంగా నాడు తీసుకున్న నిర్ణయం నేడు కోట్లాది మందికి నీడగా నిలిచిందన్నారు. తల్లితో కలిసి ప్రారంభించిన రాజకీయ యాత్రలో లక్షలాది మంది కలిసి వచ్చారన్నారు. కేవలం ఒక ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలతో ప్రారంభమైన వైసీపీ ప్రస్థానం రికార్డుస్థాయిలో విజయాలతో ముఖ్యమంత్రి స్థానం అందుకుందన్నారు. ఆది నుంచి ప్రత్యర్థులను చిత్తుచిత్తుగా ఓడిస్తు ప్రస్తుతం తిరుగులేని రాజకీయశక్తిగా ఎదిగిందన్నారు. జగన్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వైసీపీ పార్టీ సుదీర్ఘకాలం అధికారంలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో కర్నూలు, నంద్యాల జిల్లాల వ్యవసాయ సలహామండలి చైర్మన్లు బెల్లం మహేశ్వర్‌రెడ్డి, వంగాల భరత్‌రెడ్డి, మహిళా విభాగం జోనల్ ఇంచార్జి గాజుల శ్వేతారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుభాష్చ ంద్రబోష్,మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు ఎస్‌కే యూనుస్, బాషా, ఎస్సీ సెల్ నాయకులు సిహెచ్ మద్దయ్య, కటారి సురేష్, శ్రీను, కిషన్, బిసి సెల్ నాయకులు దేవపూజ, బంగారు రాజశేఖర్ సత్యం, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



గడివేముల, మార్చి12, ప్రభాతవార్త ; మండలకేంద్రమైన గడివేములలోని జెడ్పీహెచ్ స్కూల్‌లో రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం రెండు పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేశారు. ఇందులో ఒకొక్క పోలింగ్ కేంద్రానికి ఆరు మంది సిబ్బందిని కేటాయించారు. మండలంలో 962 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు. 42 మంది టీచర్లు సోమవారం జరిగే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఏర్పాట్లను గడివేముల తహసీల్దార్, అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ శ్రీనివాసులు పర్యవేక్షిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.